

## గొప్ప పండుగ



పెగడపల్లి: ప్రకృతిని పూజిస్తూ కొలిచే గొప్ప పండుగ బతుకమ్మ. వివక్షకు తావు లేని సమాజం కోరుకునేది ఇందులో దాగిన ఆంతర్యం. తీరొక్క పూలను బతుకమ్మగా పేర్చి పూజలు చేసే సంప్రదాయం తెలంగాణ సొంతం. ప్రకృతిని ఆరాధించే ఈ పూల పండుగ మహిళలకు ఎంతో ఇష్టమైనది. పండుగకున్న ప్రాశస్త్యం ఏమాత్రం తగ్గకపోగా ఇంకా పెరుగుతోంది.

– గుండి అరుణ, అర్చకురాలు, పెగడపల్లి

## సంప్రదాయానికి ప్రతిబింబం



బతుకమ్మ పండుగంటే మహిళలకు ఎంతో ఇష్టం. తీరొక్క పూలు తెచ్చి బతుకమ్మను పేర్చడం ప్రత్యేకత. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాన్ని ప్రతిబింబించేది బతుకమ్మ పండుగ. పూలతో చేసిన బతుకమ్మలతో ప్రకృతికి పట్టాభిషేకం చేస్తుంటాం. తీరొక్క పూలతో పేర్చి పూల శిఖరంపై గౌరమ్మగా పసుపు ముద్దను ఉంచి కొలుస్తుంటాం. అమ్మవారిని కొలుస్తూ ఆడి పాడుతాం.

– శ్రీరామోజు శ్రీలత, పెగడపల్లి

## ప్రాధాన్యం పెరుగుతోంది



బతుకమ్మ పండుగతోపాటు పాటలకు కూడా ప్రాధాన్యం పెరుగుతోంది. అనేక పాటలు, ఆటలు ఈ పండుగలో ఉన్నాయి. ప్రపంచంలో ఎక్కడ ప్రకృతిని పూజించరు. పూలను పూజించరు. అలాంటి మంచి సంప్రదాయం మన దగ్గరుంది. పూలతో బతుకమ్మను పేర్చి పూజించడం నిజంగా గొప్ప విషయమే. పండుగ వచ్చిందంటే సంతోషంగా అందరం కలిసి జరుపుకుంటాం.

– సుంకరి మమత, నందగిరి

# నాసిరకంగా డివైడర్ పనులు

- పట్టించుకోని అధికారులు
- రూ.20లక్షలతో నిర్మాణం

రాయికల్: రాయికల్ మున్సిపాలిటీలో డివైడర్ల ఎత్తులు పెంచేందుకు గాను రూ.20లక్షల వ్యయంతో చేపడుతున్న పనులు సంబంధిత కాంట్రాక్టర్ నాసిరకంగా చేపడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ తూతూమంత్రంగా పనులు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు.



రాయికల్‌లో నాసిరకం పనులు

రాయికల్ మున్సిపాలిటీలో శివాజీ ఏరియా నుంచి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు గతంలో ఉన్న డివైడర్లపై ఉన్న మొక్కలను సంరక్షించేందుకు గాను రూ.20లక్షల నిధులతో డివైడర్లు 2 ఫీట్ల ఎత్తు వరకు నిర్మించేందుకు, మొక్కలను సంరక్షించేందుకు పనులు చేపట్టారు. కాంట్రాక్టర్ మొదటి నుంచే నాసిరకంగా పనులు చేపడుతున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారి పర్యవేక్షించకపోవడంతో కంకర, ఇసుక డివైడర్ పనుల్లో దర్శనమిస్తున్నాయి. చేసిన పనులకు సైతం క్యూరింగ్ సైతం చేపట్టడం లేదు. ఇప్పటికైనా డివైడర్ నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### నాణ్యత లోపిస్తే చర్యలు

రాయికల్ బల్దియాలో డివైడర్ల నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటాం. బిల్లుల విడుదల విషయంలో నాణ్యత ఉంటేనే విడుదల చేస్తాం. పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదు.

– మనోహర్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్



పెగడపల్లి: మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి యాపల్ చెరువు వెళ్లే తారు రోడ్డు గుంతలమయంగా మారింది. చిన్న వర్షానికే నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. ఏళ్ల క్రితం నిర్మించిన ఈ తారు రోడ్డుకు మరమ్మతు చేయకపోవడంతో అధ్వానంగా ఉంది. పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శ్రీనివాస్, ఆర్‌అండ్‌బీ ఈఈ, ఫోన్ నంబర్: 9440818090

**వాట్సాప్ చేయండి..**

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

## అమ్మ పరమేశ్వరి.. అఖిలాండేశ్వరి..



జగిత్యాలరూరల్: పొరండ్లలో అన్నపూర్ణదేవిగా..




కోరుట్ల: మహాదేవ స్వామి ఆలయంలో..



సారంగాపూర్: దుబ్బ రాజన్న ఆలయంలో..



గొల్లపల్లి: శాకాంబరి అలంకరణలో అమ్మవారు



కోరుట్లరూరల్: చిన్నమెట్‌పల్లిలో పుష్పాలంకరణలో దుర్గాదేవి

దేవి నవరాత్రోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మండపాల వద్ద నిర్వాహకులు కుంకుమ పూజలు, అన్నదానాలు, పల్లకి సేవ, హోమాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎక్కడ చూసినా భవాని స్వాముల సందడి కనిపిస్తోంది. జై భవాని జైజై భవాని అంటూ భక్తులు అమ్మవారిని కొలుస్తున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కథలాపూర్: చింతకుంటలో కుంకుమ పూజ



పెగడపల్లిలోని రాజన్న ఆలయంలో మహిళల పూజలు



మల్లాపూర్‌లోని శ్రీకనక దుర్గాదేవి ఆలయంలో భక్తుల పూజలు



రాయికల్‌లో బోనాలతో సంఘమిత్ర మహిళలు



సారంగాపూర్: బతుకమ్మతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు

## బతుకమ్మ వేడుకలు

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని ఎస్‌ఎస్వీ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ నరేశ్ మాట్లాడుతూ.. పూలనే దైవంగా భావించి పూజించే పవిత్రమైన పండుగ బతుకమ్మ అని అన్నారు.

సారంగాపూర్: బీర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు బతుకమ్మ ఆడారు. ప్రిన్సిపాల్ రామకృష్ణ పాల్గొన్నారు.



జగిత్యాల: బతుకమ్మతో విద్యార్థులు

## విద్యార్థిని కొట్టిన టీచర్‌కు షోకాజ్ నోటీసులు

మేడిపల్లి: వారం క్రితం మండలంలోని కట్లకుంట జెడ్పీ పాఠశాల విద్యార్థి చిట్యాల చరణ్(స్మరన్)ను కొట్టిన గణితం ఉపాధ్యాయుడు మహమ్మద్ ఇమామ్‌కు డీఈవో రాము షోకాజ్ నోటీస్ జారీ చేశారు. జరిగిన ఘటనపై మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన పశు వైద్యాధికారి

జగిత్యాల: జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.ప్రకాశ్ గురువారం కలెక్టర్ సత్యప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. టీఎన్జీవో నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి, ఆనంద్, గణేశ్, రాజ్‌కుమార్, రవీందర్, పూర్ణచందర్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్: జిల్లా పశు వైద్య, సంవర్ధక శాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి.ప్రకాశ్‌ను జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. బదిలీపై వెళ్తున్న వేణుగోపాల్‌రావుకు వీడ్కోలు చెప్పారు. అధ్యక్షురాలు డాక్టర్ కొమ్మెర మనీషా, జనరల్ సెక్రటరీ అశోక్, ఉపాధ్యక్షురాలు హిమజ, జాయింట్ సెక్రటరీ రాకేశ్, అసిస్టెంట్ డైరెక్టర్ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.



డీవీఏహెచ్‌వోకు పుష్పగుచ్ఛం అందిస్తున్న వెటర్నరీ డాక్టర్లు



గెలుపొందిన విద్యార్థులతో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ భారతీనారయణ్

## పండిట్ దీనదయాళ్‌కు నివాళి

జగిత్యాలఅగ్రికల్చర్: పొలాస వ్యవసాయ కళాశాలలో గురువారం పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జీవిత చరిత్రపై ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులందజేశారు. డిస్ట్రిక్ట్ చైల్డ్ మ్యారేజ్ కోఆర్డినేటర్ భూమేశ్, అసోసియేట్ డీన్ భారతీనారయణ్ భట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ సత్యనారాయణ, మై భారత్ జగిత్యాల డిస్ట్రిక్ట్ వలంటరీ మారం గణేశ్ పాల్గొన్నారు.

జగిత్యాలటౌన్: బీజేపీ జిల్లా కార్యాలయంలో దయాళ్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి, జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, నాయకులు అనుమల్ల కృష్ణహరి, జుంబర్తి దివాకర్, భూమి రమణ, దశరథరెడ్డి, రాగిళ్ల సత్యనారాయణ, పాత రమేశ్, దురిశెట్టి మమత, గడ్డల లక్ష్మి, చెన్నాడి మధురిమ తదితరులు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న భోగ శ్రావణి తదితరులు

ధర్మపురి: పట్టణంలోని గాంధీ కూడలి వద్ద బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర నాయకులు దామెర రాంసుధాకర్, జిల్లా కార్యదర్శి లవన్‌కుమార్, అసెంబ్లీ కోకన్వీనర్ బండారి లక్ష్మణ్, నాయకులు తదితరులున్నారు.

కోరుట్ల: పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాదాపూర్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. బింగి వెంకటేశ్, రాజేందర్, ధనుంజయ్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: బీజేపీ కార్యాలయంలో నిర్వహించారు. దొనికెల నవీన్, సుంకేట విజయ్, కుడుకల రఘు, జంగుల అనిల్, బొడ్ల ఆనంద్, కొయ్యల లక్ష్మణ్, రాజిరెడ్డి, హన్మాండ్లు, మద్దెల లావణ్య తదితరులున్నారు.

## ఎన్నికల విధుల్లో ప్రాధాన్యమివ్వండి

జగిత్యాల: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జూనియర్ లెక్చరర్లు, ప్రిన్సిపాళ్లకు తమతమ హోదాల ప్రకారం అధికారులుగా కేటాయించాలని కోరుతూ తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 జిల్లా అధ్యక్షుడు కొట్టాల తిరుపతి, టీజీఎల్ఏ 711 రాష్ట్ర కార్యదర్శి విజయేందర్‌రావు జిల్లా అదనపు కలెక్టర్ రాజాగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు.

## కవి సమ్మేళనంలో జగిత్యాల కవయిత్రి

జగిత్యాలటౌన్: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మన బతుకమ్మ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతీలో జరిగిన కవి సమ్మేళనంలో జగిత్యాలకు చెందిన ప్రముఖ కవయిత్రి అయిత అనిత బతుకమ్మపై కవితాగానం చేసి అవార్డు అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న అనిత

## వైద్యశిబిరం

మల్యాల: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం స్వస్థ నారీ–శక్తి పరివార్ అభియాన్‌లో భాగంగా వైద్యశిబిరం నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన 250 మందికి పైగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మండల వైద్యురాలు మౌనిక, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించాలి

జగిత్యాలరూరల్: జీపీఎఫ్ ప్రతిపాదనలు జిల్లాపరిషత్ కార్యాలయంలో స్వీకరించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఆనందరావు అన్నారు. గురువారం జిల్లాపరిషత్ ఆధీనంలో పని చేస్తున్న సుమారు 1,600 మంది జీపీఎఫ్ లోన్స్ పార్ట్ ఫైనల్స్, ఫైనల్ పేమెంట్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ద్వారా కాకుండా నేరుగా జిల్లాపరిషత్ కార్యాలయంలో స్వీకరించాలని జిల్లాపరిషత్ సీఈవో గౌతమ్‌రెడ్డికి పీఆర్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం సమర్పించారు.



సీఈవోకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

## హిందువుల్లో ఐక్యతను పెంచడమే లక్ష్యం

పెగడపల్లి: హిందువుల్లో ఐక్యతను పెంచడమే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యమని జిల్లా బాధ్యులు అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో గురువారం విజయ దశమి ఉత్సవం ఘనంగా జరిగింది. మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మండల ఉత్సవ సమితి సభ్యులు రాజేశం, పార్థసారథి, నర్సింహరెడ్డి, గంగాధర్, కొమురెల్లి, లక్ష్మణ్, రాములు, మల్లేశం, రాజశేఖర్, శ్రీనివాస్, మహేందర్, స్వయం సేవకులు పాల్గొన్నారు.

జగిత్యాలటౌన్: సంఘటిత హిందూ సమాజంతోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని, ఇందుకోసమే ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్లుగా కృషి చేస్తోందని ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ సాయికృష్ణ అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ విద్యానగర్ బస్తీ ఆధ్వర్యంలో గురువారం విజయదశమి ఉత్సవాన్ని విద్యానగర్ రామాలయంలో నిర్వహించారు. ప్రముఖ నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ మృదుల హాజరవగా.. ప్రధాన వక్తగా సాయికృష్ణ పాల్గొన్నారు. మాజీ కౌన్సిలర్లు ఏసీఎస్ రాజు, అరవలక్ష్మి, శ్రీహరి, కొలిచాల రవీందర్, శంకర్, చిత్తారి మధుకర్, రమేశ్, పురుషోత్తంరావు, వెంకట్‌రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న స్వయం సేవకులు

రాయికల్: హిందూ ధర్మ పరిరక్షణే ఆర్‌ఎస్‌ఎస్ ధ్యేయమని జిల్లా కార్యవాహ్ గోల్కొండ నాగరాజు అన్నారు. రామాజీపేట గ్రామంలో ఆర్‌ఎస్‌ఎస్ శతజయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అయిల్నేని ఎర్రరెడ్డి, వేల్పుల స్వామియాదవ్, లక్ష్మీనర్సయ్య, ఆకుల మహేశ్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోదారి ఉరకలు..




ఇబ్రహీంపట్నం: ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి భారీగా నీళ్లు రావడంతో.. గురువారం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 39 గేట్లు ఎత్తి గోదావరిలోకి 3లక్షల క్యూసెక్కుల నీటిని వదలారు. ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి వద్ద గోదావరి ఉరకలేస్తూ శివాలయం చుట్టూ ప్రవహిస్తోంది. గోదావరి వైపు ఎవరూ వెళ్లకుండా అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

## నేలకొరిగిన వరిపైరు



పెగడపల్లి: మండలంలో బుధవారం రాత్రి నుంచి గురువారం రాత్రి వరకు కురిసిన వర్షానికి ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. వాన కారణంగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. గాలి వానతో పొట్ట దశలో ఉన్న వరిపైరు నేలకొరిగింది. ఇలాగే వర్షాలు కురిస్తే నేలకొరిగిన వరిపైరు దెబ్బతినే అవకాశముంటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## విద్యావిధాన రూపకల్పన కమిటీ సభ్యుడిగా వేణుగోపాల్



కోరుట్లటౌన్: రాష్ట్ర విద్యావిధాన రూపకల్పన కమిటీ సభ్యుడిగా కోరుట్ల రశ్మీధర్ తేజ బీఎడ్, డీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ పీచర వేణుగోపాల్‌ను నియమించినట్లు శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జె.రవికుమార్ ఉత్తర్వుల్లో గురువారం పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జాతీయ విద్యావిధానం 2020 మార్గదర్శాలకనుగుణంగా తెలంగాణ రైజింగ్ 2047 పేరుతో సొంత విద్యావిధాన రూపకల్పన కమిటీని నియమించింది. రాష్ట్రస్థాయిలో కమిటీలో నలుగురి సభ్యులను నియమించినట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆ నలుగురిలో వేణుగోపాల్‌కు స్థానం దక్కడంపై అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.



## క్లుప్తంగా

### సమావేశానికి రండి



సమావేశానికి రావాలని బొట్టు పెట్టి ఆహ్వానిస్తున్న అధ్యాపకురాలు

సారంగాపూర్/మల్యాల: సారంగాపూర్ ప్రభుత్వ, బీర్‌పూర్ జూనియర్ కళాశాలల్లో ఈనెల 26న నిర్వహించే పేరెంట్స్ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులను అధ్యాపకులు ఆహ్వానిస్తున్నారు. గ్రామాల్లో విద్యార్థుల తల్లులకు బొట్టు పెట్టి, తండ్రులకు ఆహ్వాన పత్రికలను అందించి సమావేశానికి రావాలని కోరారు.

మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించే టీచర్స్, పేరెంట్స్ సమావేశానికి రావాలని కోరుతూ అధ్యాపకులు ఇంటింటా తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు బొట్టు పెట్టి ఆహ్వానించారు. గతంలో సమావేశానికి రావాలని ఆహ్వానించినా రాకపోవడంతో వినూత్నంగా ఇంటింటా తిరిగి బొట్టు పెట్టి ఆహ్వానించినట్లు ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు.

### అగ్ని ప్రమాదాలపై అవగాహన



ఇబ్రహీంపట్నం: అగ్ని ప్రమాదాలు జరిగితే ఏవిధంగా మంటలార్పాలో మండల కేంద్రంలోని హిందుస్తాన్ పెట్రోలియం బంకు వద్ద గురువారం హిందుస్తాన్ పెట్రోలియం సేల్స్ ఆఫీసర్ రాకేశ్ సిబ్బందికి అవగాహన కల్పించారు. హెచ్‌పీ పెట్రోల్ బంక్ యజమాని మోహన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

### ఓటరు హక్కులను కాపాడడమే లక్ష్యం



మాట్లాడుతున్న నవీన్

కథలాపూర్: నిజమైన ఓటరు హక్కులను కాపాడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు న్యాత నవీన్ అన్నారు. గురువారం కలిగోట గ్రామంలో ఓటు చోరీ కార్యక్రమంలో భాగంగా నాయకులు ఇంటింటికెళ్లి ఓటరు జాబితా పరిశీలించారు. జిల్లా కార్యదర్శి కల్లెడ గంగాధర్, యూత్ మండలాధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ, ముద్రకోల అనిల్, హన్మంతరెడ్డి, భూమేశ్, అశోక్, సాయితేజ పాల్గొన్నారు.

### సన్మానం



జగిత్యాలజోన్: మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా నియమితులైన సిరిపురం మహేంద్రనాథ్‌ను గురువారం న్యాయవాదులు సన్మానించారు. సబ్ కోర్టు పీపీ బిట్ల నర్సయ్య, న్యాయవాదులు బెత్తపు లక్ష్మణ్, రవీంద్రకుమార్, వెంకటేశ్వర్‌రావు, చిత్తారి మల్లయ్య, రమేశ్ ఉన్నారు.

### నియామకం



రాయికల్: పట్టణ వెంకటేశ్వర విశ్వబ్రాహ్మణ మన్మయ సంఘం అధ్యక్షుడిగా మానాల వెంకటి గురువారం ఎన్నికయ్యారు. గాజోజి మురళి, గట్టుపల్లి నరేశ్‌కుమార్, పిప్పోజి మహేందర్‌బాబు, గట్టుపల్లి మహేశ్‌కుమార్, సంకోజి అశోక్ పాల్గొన్నారు.

### పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



ప్రతిజ్ఞ చేయిస్తున్న సూపర్‌వైజర్ పద్మావతి

రాయికల్: పోషకాహారంతోనే బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని సూపర్‌వైజర్ పద్మావతి అన్నారు. పోషణ మాసం సందర్భంగా గురువారం పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పోషకాహార పదార్థాలపై అవగాహన కల్పించారు. ప్రతిజ్ఞ చేయించారు. ఏఎస్ఎం విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

### జీవన్‌రెడ్డి పూజలు

సారంగాపూర్: దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా గురువారం మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అర్పపల్లి గ్రామంలో దుర్గాదేవి అమ్మవారి మండపంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.